

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 235 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 27 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## రోడ్డుపైకి దూసుకొచ్చిన అడవి మృగం..



నంద్యాల: శ్రీశైలం-సున్నిపెంట రోడ్డుమార్గంలో ముగ్గురి యువకులపై ఎలుగుబంటి దాడి చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. సున్నిపెంటకు చెందిన రామ్ నాయక్ తన ఇద్దరి స్నేహితులతో కలిసి ఇవాళ (ఆదివారం) తెల్లవారుజామున ద్విచక్రవాహనంపై శ్రీశైలానికి బయలుదేరాడు. అయితే మార్గమధ్యంలో రోడ్డుపైకి ఒక్కసారిగా ఎలుగుబంటి వచ్చింది. దాన్ని చూసి యువకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే వాహనాన్ని నిలిపివేశారు.

### బాలకృష్ణ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు

## తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



- బాలకృష్ణకు ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ అవార్డు
- బాలయ్యపై అభినందనల వర్షం
- బాలకృష్ణను ఆయన నివాసంలో సత్కరించిన కిషన్ రెడ్డి

పద్మ భూషణ్ పురస్కారానికి ఎంపికైన టాలీవుడ్ కథానాయకుడు,

## అసహనానికి పరాకాష్ట.. కేటీఆర్



హైదరాబాద్, జనవరి 26: కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరు కారణంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జీర్ణం కావడం లేదని.. ఈ నేపథ్యంలో ఆయనకు ఈనో ప్యాకెట్లు పంపిస్తానని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిన అనంతరం రాష్ట్రంలో సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అసహనానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పరాకాష్టగా మారారన్నారు. పథకాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుంటే.. అవి ఎందుకు అని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రశ్నించారని గుర్తు చేశారు.

### నాకు 'పద్మభూషణ్' ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు: బాలకృష్ణ



- పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్
- అందరికీ వినమ్రంగా ధన్యవాదాలు తెలిపిన బాలయ్య
- ముఖ్యంగా, అభిమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని వెల్లడి

సినీ రంగంలో విశేష రీతిలో విజయాలు అందుకుంటూ, అటు రాజకీయ రంగంలోనూ, మరోవైపు సామాజిక సేవా దృక్పథంలోనూ తనదైన రీతిలో ముందుకు వెళుతున్న

### రాజ్ భవన్ లో ఎట్ హెూం...

## హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...

- రిపబ్లిక్ డే వేడుకల అనంతరం విజయవాడలో ఎట్ హెూం కార్యక్రమం
- హాజరైన కూటమి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు
- అతిథులకు అల్పాహార విందు ఇచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్







విజయవాడ : ఇవాళ రిపబ్లిక్ డే వేడుకలు ముగిసిన అనంతరం, విజయవాడ రాజ్ భవన్ లో ఎట్ హెూం కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వ ప్రముఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు, ఏపీ హైకోర్టు సీజే, జడ్జిలు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. ఎట్ హెూం సందర్భంగా గవర్నర్... అతిథులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగింది.

### ఏపీలో రిపబ్లిక్ వేడుకలు..

### అసెంబ్లీ ప్రాంగణంలో ఆసక్తికర సన్నివేశం..




- శాసనసభలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- 75 ఏళ్లలో 106 సార్లు రాజ్యాంగాన్ని సవరించుకున్నామని, రానురాను అసెంబ్లీలో పని దినాలు తగ్గిపోతున్నాయని,
- ఏపీ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానన్నారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ శాసనమండలి లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి. శాసనసభలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం... స్వేచ్ఛ, సమానత్వం, ఓటుహక్కు కల్పించిందని, సమైక్య స్ఫూర్తిని, రాజ్యాంగ విలువల్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటం ప్రదర్శన రాష్ట్రం గర్వించదగిన అంశం అంటూ పవన్ స్పందన

ఢిల్లీ: ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటాన్ని ప్రదర్శించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఏపీకి సంబంధించి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏటికొప్పాక లక్క బొమ్మలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన శకటం ప్రదర్శించడం రాష్ట్రం గర్వించదగిన అంశం అని పేర్కొన్నారు. ఏటికొప్పాక బొమ్మలకు ప్రాచుర్యం కల్పించాలని, కళాకారుల నైపుణ్యం ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. "రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి... రాష్ట్రానికి వచ్చే అతిథులకు ఇచ్చే జ్ఞాపికలలో ఏటికొప్పాక బొమ్మలను భాగం చేయడం జరిగింది. గతంలో ఈ బొమ్మల తయారీ కళలో నైపుణ్యం చాటినందుకు ఇద్దరు కళాకారులు రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. ఇవాళ ఏటికొప్పాక బొమ్మలతో కూడిన శకటాన్ని రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రదర్శించడం కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

### చెత్త తీసేసిన

## ప్రధాన నరేంద్ర మోదీ



- "స్వచ్ఛభారత్" పట్ల తనకున్న అంకిత భావాన్ని చాటుకున్నారు.
- మోదీ కంటికి చెత్త కనిపించడంతో దాన్ని వెంటనే తీసేసి..
- పక్కనే ఉన్న తన భద్రతా సిబ్బంది చేతికి అందించారు.

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో దేశ 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి "స్వచ్ఛభారత్" పట్ల తనకున్న అంకిత భావాన్ని చాటుకున్నారు.

### కాంగ్రెస్ మాట ఇస్తే..

## ఎప్పటికీ వెనక్కి తగ్గదుల

- ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లు ..
- రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం.
- రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు.
- దేశమంతటా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని
- గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు.



నారాయణపేట జిల్లా: రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏళ్ల తరబడి ఎన్నో పథకాలను అన్నదాతల కోసం కాంగ్రెస్ అమలు చేసిందని అన్నారు. భూమికి, విత్తనానికి ఎలాంటి అనుబంధం ఉంటుందో.. అదే స్థాయిలో రైతుకు కాంగ్రెస్ పార్టీకి అంతటి అనుబంధం ఉందని తెలిపారు. నేడు నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్రానికి కొడంగల్ నుంచి అంకితం చేస్తున్నామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లు .. రైతు భరోసా, రేషన్ కార్డులు మార్చ్ 31 దాకా రాష్ట్రంలోని ప్రతీ లబ్ధిదారుడికి అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

#### కొడంగల్‌కు న్యాయం జరగలేదు..

నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో ఇవాళ(ఆదివారం) 4 పథకాలను సీఎం రేవంత్ ప్రారంభించారు. రైతు భరోసా,

### ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ

## రాష్ట్రంలో ప్రజా సంక్షేమ మాత్రం ఆగదని

- కేసీఆర్.. గత పదేళ్ల తన పాలనలో నిరుపేదలను పట్టించుకోలేదన్నారు.
- ఒక్క రేషన్ కార్డు సైతం ఆ సమయంలో వారికి మంజూరు చేయలేదని ఆయన మండిపడ్డారు.
- ప్రపంచంలోనే అత్యంత బలమైన ప్రజాస్వామ్య దేశం భారతదేశమన్నారు.
- మీకు ఎవరికీ అన్యాయం జరగదని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన హామీ



ఖమ్మం, జనవరి 26: ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ మాత్రం ఆగదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కేసీఆర్.. గత పదేళ్ల తన పాలనలో నిరుపేదలను పట్టించుకోలేదన్నారు. అలాగే ఎక్స్ వేదికగా పోస్టులు పెడుతోన్న నాయకుడికి సైతం తాను స్పష్టంగా చెబుతున్నానని.. ఒక్క రేషన్ కార్డు సైతం ఆ సమయంలో వారికి మంజూరు చేయలేదని ఆయన మండిపడ్డారు. వారు.. ఆ సమయంలో ఈ పని చేసి ఉంటే.. నేడు తాము ఈ రేషన్ కార్డులు మంజూరు చేసే అవసరం ఉండేది కాదన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లాలోని కోణిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

### బీజేపీకి రాజ్యాంగం అంటే

## గౌరవం లేదు: వైఎస్ షర్మిల




- ఆ రెండు పార్టీలు పోటీలు పడి పొత్తులు పెట్టుకుంటున్నాయని మండిపడ్డారు.
- ఆంధ్ర రత్న భవన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- వైఎస్ఆర్ ఆశయాలను తుంగలో తొక్కారని వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శించారు.

విజయవాడ: ఆంధ్ర రత్న భవన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.

### బండి సంజయ్

## వ్యాఖ్యలపై కవిత ధ్వజం



- బండి సంజయ్ మాటలు రాష్ట్రాల హక్కులను హరించేలా ఉన్నాయని ధ్వజమెత్తారు.
- కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు
- రేవంత్ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతుందని కవిత ఆరోపించారు.

హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయమన్న బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నానని

## నాకు 'పద్మభూషణ్' ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు: బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారం వరించిన సంగతి తెలిసిందే. కేంద్రం నిన్న బాలయ్యకు పద్మభూషణ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో, బాలకృష్ణ స్పందించారు. తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. తనకు పద్మ అవార్డు ప్రకటించగానే, ఎంతోమంది స్పందించి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారని, వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వివరించారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో పాలుపంచుకున్న సహచర నటీనటులు, టెక్నీషియన్లు, ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, కుటుంబసభ్యులు, యావత్ సినీ రంగానికి మొత్తం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ముఖ్యంగా, ఈ సందర్భంగా అభిమానులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. నా వెన్నంటే ఉండి, అనుక్షణం ప్రోత్సహిస్తున్న అభిమానులకు, నాపై అమితమైన ఆదరాభిమానాలు ప్రదర్శిస్తున్న ప్రేక్షకులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అని బాలకృష్ణ తెలిపారు. ఇక, ఇతర పద్మ అవార్డు గ్రహీతలందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని వెల్లడించారు.

## రోడ్డుపైకి దూసుకొచ్చిన అడవి మృగం..

యువకులను అప్పటికే గమనించిన భళ్లూకం వారిపైకి ఆగ్రహంగా దూసుకెళ్లింది. అనంతరం తీవ్రంగా దాడి చేసింది. వారిని గట్టిగా పట్టుకుని గోళ్లు, పళ్లతో గాయపరిచింది. ఈ ఘటనలో ముగ్గురికీ గాయాలయ్యాయి. ఒకరికి తీవ్ర రక్తస్రావం కాగా, మరో యువకుడి కంటికి బలమైన దెబ్బలు తగిలాయి. దీంతో అతని కన్ను మూసుకుపోయింది. దాడిని గమనించిన ఇతర వాహనదారులు.. బాధితులను హుటాహుటిన సున్నిపెంట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితులను అటవీ శాఖ సిబ్బంది పరామర్శించారు. వారి నుంచి దాడికి సంబంధించిన సమాచారం తెలుసుకున్నారు. కాగా, ఇటీవల కాలంలో నల్లమల అటవీ ప్రాంతం నుంచి ఎలుగుబంట్లు, చిరుతలు వంటివి జనావాసాల్లోకి ఎక్కువగా వస్తున్నాయి. ప్రజలపై దాడి చేస్తూ ప్రాణాలు తీసే ప్రయత్నం చేస్తున్నాయి. దీనిపై అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కాళేశ్వరం మూడేళ్లకే కూలింది..

"ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేయలేదు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా.. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి. ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించినప్పుడు ఆ పదవి ఎందుకు. మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది. ప్రాజెక్టుల కోసం భూ సేకరణ చేస్తే ప్రజలను రెచ్చగొడుతున్నారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించా. మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరుడు ప్రజా సేవ చేస్తుంటే.. ఏం పదవి ఉందని అంటున్నారు. కేసీఆర్ కుటుంబం వల్లే మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదు. సోదరులు, బంధువులు అందరికీ పదవులు ఇస్తేనే.. మంచిదా? కుటుంబం అంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు. కేసీఆర్ తన కుటుంబానికి, బంధువులకు పదవులు ఇచ్చారు. కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారు. పేదలంతా ఎక్కడ ఉన్నా.. రేషన్‌కార్డు తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలపై కవిత ధ్వజం

అన్నారు. భారత రాజ్యాంగంపై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం నాడు సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమంలో కవిత పాల్గొని మాట్లాడారు. బండి సంజయ్ మాటలు రాష్ట్రాల హక్కులను హరించేలా ఉన్నాయని ధ్వజమెత్తారు. ఫెడరల్ స్ఫూర్తిలో కేంద్ర ప్రభుత్వానికి ఏం పని అని కవిత ప్రశ్నించారు. కిందస్థాయిలో పథకాలు అమలు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వాలే కదా అని నిలదీశారు. బాధ్యతాయుతమైన కేంద్రమంత్రి పదవిలో ఉండి రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వమనే మాట మాట్లాడుతున్నారంటే రాజ్యాంగంలో ఉన్న ఫెడరల్ స్ఫూర్తి ఏమైనట్లు అని ప్రశ్నించారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల హక్కులను హరించే అధికారం వాటికి లేదని చెప్పారు. పాకెట్ డైరీలా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారని అన్నారు. దేశమంతా తిరుగుతూ రాజ్యాంగాన్ని కాపాడాలని అంటున్నారని.. కానీ తాను ఆయనను తెలంగాణకు రావాలని స్వాగతిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంది.. మీరు చెబుతున్న రాజ్యాంగాన్ని ముందు తెలంగాణలో కాపాడాలని కవిత చెప్పారు. తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కదా.. మీరు చెబుతున్న రాజ్యాంగ విలువలు ముందు ఇక్కడ కాపాడాలని కవిత హితవు పలికారు. కొన్ని నెలల క్రితం ఆసిఫాబాద్‌లో మతకల్లోహాలు జరిగి వందలాదిమంది నిరాశ్రయులయ్యారు.. వాళ్ల గురించి ఒక్క నాయకుడు కూడా ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఆసిఫాబాద్‌లో నెలల తరబడి ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారని చెప్పారు. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి వాళ్లకు ఎలాంటి ఆర్థిక సహాయం, నష్టపరిహారం అందలేదన్నారు. ప్రభుత్వ పెద్దలు కనీసం వాళ్లను పరామర్శించలేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు కనీసం అటువైపు చూడలేదని మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతుందని కవిత ఆరోపించారు.

## చెత్త తీసేసిన ప్రధాన నరేంద్ర మోదీ

ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.

2025: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మోదీ ఏమన్నారంటే..

ప్రోటోకాల్ ప్రకారం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌ను మోదీ స్వాగతం పలికాల్సి ఉంది. ధన్‌ఖడ్ వాహనాలు వస్తుండటం గమినించిన ప్రధాని ఆయనను రిసీవ్ చేసుకునేందుకు ఎంట్రన్స్ వైపు బయలుదేరారు. ఆ సమయంలో మోదీ కంటికి చెత్త కనిపించడంతో దాన్ని వెంటనే తీసివేసి.. పక్కనే ఉన్న తన భద్రతా సిబ్బంది చేతికి అందించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరాన్ని మోదీ తన చర్యతో మరోసారి బలంగా చాటారు. స్వచ్ఛభారత్ మిషన్‌కు మోదీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అందరికీ తెలిసినదే. 2014 నుంచి స్వచ్ఛభారత్ దిశగా భారత్ దూసుకెళ్తోంది. రిపబ్లిక్ డే వేళ స్వచ్ఛభారత్ ప్రాధాన్యతను చాటిన ప్రధాని వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## బాలకృష్ణ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై అభినందనల జడివాన కురుస్తోంది. హైదరాబాదులోని ఆయన నివాసం సందర్శకులతో రద్దీగా మారింది. ఈ ఉదయం నుంచి ప్రముఖులు ఆయన నివాసానికి వచ్చి స్వయంగా అభినందిస్తున్నారు. తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని బాలకృష్ణ నివాసానికి వచ్చారు. ప్రతిష్ఠాత్మక పద్మ భూషణ్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఆయనను అభినందించారు. బాలయ్య తెలుగు చిత్రపరిశ్రమకు విశేష సేవలు అందించారని, అందుకే ఈ విశిష్ట పురస్కారం ఆయనను వరించిందని కిషన్ రెడ్డి కొనియాడారు. బాలకృష్ణ తిరుగులేని నటుడు అనే విషయం పక్కనబెడితే... ప్రజలకు అందిస్తున్న సేవలకు గాను పద్మభూషణ్ అందుకునేందుకు మరింత అర్హుడని పేర్కొన్నారు. కాగా, బాలయ్యను ఆయన నివాసంలో కిషన్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణతో కాసేపు చర్చించారు.

## అసహనానికి పరాకాష్ట.. కేటీఆర్

ఏ ఊరికి పోదామో నువ్వే డిసైడ్ చేయి.. ఒక్క లబ్దిదారుడికి అన్యాయం జరిగినా అడగాలంటూ కేటీఆర్‌కు మంత్రి పొన్నం సవాల్ విసిరారు. ఇక రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ చిత్రాలు ఉండాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేయడంపై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఇందిరమ్మ పేరు పెడితే నగదు ఇవ్వారా? ఎలా ఇవ్వరో మేము చూస్తామన్నారు.

కేంద్ర మంత్రి బండికి వార్నింగ్..

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గురించి అవహేళగా మాట్లాడితే.. ఊరుకునేది లేదంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఇందిరాగాంధీని గతంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్.. అపర కాళీకా మాతతో పోల్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 10 నెలల కాలంలో.. జీఎస్టీ రూపంలో రూ. 37 వేల కోట్లు కేంద్రం వసూల్ చేసిందని.. మరి అందులో తెలంగాణకు కేంద్రం ఎంత ఇచ్చిందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఎవరు ఎన్ని కుట్రలు చేసినా..

వీళ్లేమైనా దేశం కోసం ..

దీన్ దయాళ్ అంత్యోదయ, దీన్ దయాళ్ గృహ జ్యోతి వంటి పేర్లు.. ప్రభుత్వ పథకాలకు ఎందుకు పెట్టారని బీజేపీ నేతలను సూటిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. వీళ్లేమైనా దేశం కోసం ప్రాణ త్యాగం చేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని.. ఒక్క రూపాయి అయినా.. కేంద్రం నుంచి అదనంగా తీసుకు వచ్చారా? అని కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు పొన్నం ప్రభాకర్ చురకలంటించారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీని ఇంకొక్క మాటన్న భారతీయులు ఊరుకోరని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అరిటాకులో భోజనం చేయడం వల్ల ఇన్ని లాభాలున్నాయా..?

పద్మ పురస్కారంపై స్పందించిన బాలయ్య బాబు

ఇంతకీ కేంద్ర మంత్రి ఏమన్నారంటే..?



కరీంనగర్ నగర మేయర్ సంతోష్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో వారంతా బీజేపీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం ఇచ్చే ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఒక్క ఇల్లు కూడా ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు.

# ఏపీలో రిపబ్లిక్ వేడుకలు.. అసెంబ్లీ ప్రాంగణంలో ఆసక్తికర సన్నివేశం..

మొదటి పేజి తరువాయి




75 ఏళ్లలో 106 సార్లు రాజ్యాంగాన్ని సవరించుకున్నామని, రానురాను అసెంబ్లీలో పని దినాలు తగ్గిపోతున్నాయని, బడ్జెట్ సమావేశాలు ఒకప్పుడు 45 రోజులపాటు జరిగేవని అన్నారు. ఇప్పుడు చాలా తక్కువ రోజులు నడుస్తున్నాయని, ఇది చాలా బాధాకరమని అన్నారు. చర్చలు జరిగితేనే లోటుపాట్లు తెలిసేవని, ఏడాదిలో శాసనసభ కనీసం 75 రోజులు నడవాలన్నారు.

### తెలుగు రాష్ట్రాలకు సప్త పద్మాలు

84 మంది కొత్త ఎమ్మెల్యేలు వచ్చారని, వారికి అవగాహన కల్పిస్తామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. వచ్చే నెలలో వారికి ప్రత్యేక శిక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. లోక్ సభ స్పీకర్, వెంకయ్య నాయుడు వంటి పెద్దల్ని రప్పించేందుకు కృషి చేస్తున్నామని, మన రాష్ట్రం అగ్రగామిన నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపిచ్చారు. ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పోలవరాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, పోలవరం పూర్తయితే రాష్ట్ర అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఏపీలో పింఛన్ రూ. 4 వేలు ఇస్తుంటే... పాట్నాలో 60 ఏళ్లు దాటిన వారికి కేవలం రూ. 400 ఇస్తున్నారన్నారు. ఏపీ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు.

### సలాం సైనికా సినిమా ట్రైలర్ ఆవిష్కరణ

కాగా అసెంబ్లీ ప్రాంగణంలో సలాం సైనికా సినిమా ట్రైలర్ ఆవిష్కరణ జరిగింది. ఈ ట్రైలర్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. ఫిబ్రవరి 14న సలాం సైనికా చిత్రం విడుదల కానుంది. సైనికులకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని తన భావన అని.. ఈ సినిమాలో 200 మంది కొత్త నటులు నటించారని, సినిమా అంతా ఏపీలోనే నిర్మించారన్నారు. సమాజానికి సందేశం ఇచ్చే సినిమాలకు తమ ప్రోత్సహం ఉంటుందని అయ్యన్న పాత్రుడు అన్నారు. త్రివర్ణ పతాకాన్ని శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల, మత ప్రాంతాలకు అతీతంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయని, కుల, మతాలు, ప్రాంతాల మధ్య విభేధాలు సృష్టిస్తున్నారన్నారు. పేదవాడికి ఓ చదువు, లేనివాడికి ఓ చదువు అందుతుందని, చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని అందరూ గ్రహించాలన్నారు. ప్రజలు తమ హక్కులు గురించి తెలుసుకోవాలని, పాఠ్యాంశాల్లో రాజ్యాంగ విలువల్ని పొందుపరచాలని మోషేన్ రాజు అన్నారు

# బీజేపీకి రాజ్యాంగం అంటే గౌరవం లేదు: వైఎస్ షర్మిల

మొదటి పేజి తరువాయి




ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. మనకున్న ఈ హక్కులు అన్ని మన రాజ్యాంగం కల్పించినవేనని.. బీజేపీకి రాజ్యాంగం అంటే గౌరవం లేదని విమర్శించారు. స్వాతంత్ర్య పౌరులను సయితం అవమానిస్తోందని, అంబేద్కర్‌ను హేళన చేస్తోందని, మహాత్మ గాంధీని విలన్‌గా చూపిస్తున్నారని, మహాత్మను చంపిన గాడ్సేకి గుడులు కడుతున్నారని దుయ్యబట్టారు. మతం,కులం పేరుతో బీజేపీ నేతలు కలహాలు రేపుతున్నారని, దేశ సంపదను ప్రధాని మోదీ దోస్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు.

### నాలుగు పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం..

### బాబుది తెరముందు పొత్తు.. జగన్ ది తెరవెనుక పొత్తు..

ప్రధాని మోదీ ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని దుర్వినియోగం చేస్తున్నారని, పార్లమెంట్ వేదికగా అంబేద్కర్‌ను అవమానించారని వైఎస్ షర్మిల విమర్శించారు. ఏపిలో ఉన్న రెండు పెద్ద పార్టీలు తెలుగుదేశం, వైఎస్సార్‌టీపీలు బీజేపీతో జత కట్టాయని, బీజేపీ చేస్తున్న అన్యాయానికి వత్తాసు పలుకుతున్నాయని దుయ్యబట్టారు. విభజన హామీలపై బీజేపీ మోసం చేసినా.. ఆ రెండు పార్టీలు పోటీలు పడి పొత్తులు పెట్టుకుంటున్నాయని మండిపడ్డారు. సీఎం చంద్రబాబుది తెరముందు పొత్తు అయితే.. మాజీ సీఎం జగన్‌ది తెరవెనుక పొత్తు అని అన్నారు.

### జగన్ బీజేపీకి గులాం గిరీ

జగన్ బీజేపీకి గులాం గిరీ చేశారని, వైఎస్ఆర్ ఆశయాలను తుంగలో తొక్కారని వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శించారు. వైఎస్సార్‌సీపీకి దళితులు ఓట్లు వేసి గెలిపిస్తే వారి పట్ల కృతజ్ఞత భావం లేదన్నారు. బీజేపీ దళితులను అవమానిస్తుంటే కనీసం చిన్న ఖండన కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అంబేద్కర్‌ను అవమానిస్తే వైఎస్సార్‌సీపీ ఎందుకు మౌనం పాటిస్తోందని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహాలు పెడితే గౌరవం ఉన్నట్లు కాదని.. పార్లమెంట్ వేదికగా అంబేద్కర్‌కు అవమానం జరిగితే జగన్ మౌనం వహించారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక్క మాట కూడా మాట్లాడలేదని, అంబేద్కర్‌ను అవమానిస్తే ఆ రెండు పార్టీలకు చీమ కుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు.

### బీజేపీతో ప్రమాదం పొంచి ఉంది

బీజేపీతో ప్రమాదం పొంచి ఉందని, బీజేపీ అధికారంలో ఉంటే రాజ్యాంగాన్ని మార్చుతుందని, అలాగే రిజర్వేషన్లు కూడా ఎత్తేస్తుందని వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ ఈ దేశ సంపదను అదానీకి కట్ట బెడుతోందని, ఇంకా అధికారంలో ఉంటే మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతుందని ఆరోపించారు. ఈ దేశానికి మేలు చేసేది కాంగ్రెస్ మాత్రమేనని వైఎస్ షర్మిల అన్నారు.

# ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ మాత్రం ఆగదని

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత బలమైన ప్రజాస్వామ్య దేశం భారతదేశమన్నారు. భారతదేశానికి నేడు అత్యంత పవిత్రమైన రోజు.. ఈ దేశ రాజ్యాంగాన్ని ఆమోదింప జేసుకున్న రోజు అని గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు జరుపుతోన్న ఈ నాలుగు పథకాలకు రూ. 45 వేల కోట్ల ఖర్చు అవుతోందని ఆయన సోదాహరణగా వివరించారు. పదేళ్ల మీ పాలనలో గడీలలో కూర్చొని లెక్కలు రాసి దోపిడీ చేశారంటూ బీఆర్ఎస్ అగ్రనాయకులను డిప్యూటీ సీఎం విమర్శించారు. తాము గ్రామ గ్రామాన సభలు నిర్వహించి ప్రజల మధ్యలో వారి ఆమోదంతో పథకాలు కేటాయిస్తున్నామని తెలిపారు. గత మూడు రోజులుగా రాష్ట్రంలో పేట్రేగిపోయారంటూ బిఆర్ఎస్ నాయకులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు జరిపే సంక్షేమ పథకాల అమలుపై దుష్ప్రచారం చేసి అల్లరి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు.

### అరిటాకులో భోజనం చేయడం వల్ల ఇన్ని లాభాలున్నాయా..?

తరహా వ్యాఖ్యలు గమనించాలని.. అటువంటి వ్యక్తులకు బుద్ది చెప్పాలంటూ ప్రజలకు సూచించారు. మీకు ఎవరికీ అన్యాయం జరగదని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఎటువంటి షరతులు లేకుండా వ్యవసాయానికి అనువుగా ఉన్న ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

### కోట్లు ఖర్చు పెట్టి.. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్



### నిర్మించిన కేసీఆర్

ఎటువంటి షరతులు కానీ.. నిబంధనలు కానీ లేవని.. వ్యవసాయం చేసే రైతులందరికీ ఈ పథకం వర్తింపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పడం కానీ, మోసపూరిత వాగ్దానాలు చేయడం కానీ చేయదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు పాలన చేసి ఒక్క లక్ష రూపాయలు సైతం రుణమాఫీ చేయ లేక పోయారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం అందించిన హామీల్లో భాగంగా.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు.

### న్యూఢిల్లీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ. పది లక్షల వరకూ బిల్లులు చెల్లిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. రూ. 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ఇక మహిళలకు రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు కింద ఇవ్వబోతున్నామని ఆయన ప్రకటించారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకొన్న బిఆర్ఎస్ నేతలు కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని వీటిని గమనించాలంటూ ఈ సందర్భంగా ప్రజలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు.

### పద్మ పురస్కారంపై స్పందించిన బాలయ్య బాబు

ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలు.. గద్దెనెక్కి ఏడాది కాలం అయిన కానీ అమలు చేయడం లేదంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇక ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అయితే... రేవంత్ ప్రభుత్వంపై విమర్శనాస్త్రం సంధిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అగ్రనేతలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క్ నిప్పులు చెరుగుతోన్నారు. అంతేకాదు.. దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు దాదాపు రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడి తీసుకు రావడంపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.దీంతో వారికి ఈనో ప్యాకెట్లను కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలు కోరియర్‌లో పంపిస్తున్నారు. అలాగే బీఆర్ఎస్ నేతలను లక్ష్యంగా చేసుకొని ఈనో యాడ్స్‌ను తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు

మొదటి పేజి తరువాయి



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులను సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇక్కడి నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ పథకాలను చంద్రవంచ నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2023 దాకా కొడంగల్‌కు జరగాల్సిన స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో తాను సీఎం అయ్యానని.. తాను ఇప్పుడు సమయం కేటాయించ లేకపోయినా.. కొడంగల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

### రుణమాఫీ చేశాం..

దేశమంతటా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామన్నారు. ఏడాదికి ఎకరాకు రూ.12వేలు చొప్పున రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు. ఇవాళ ఆదివారం కాబట్టి రైతుభరోసా డబ్బులు జమకావు అని చెప్పారు. అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారని గుర్తుచేశారు.

### గత ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇవ్వలేదు

భూమిలేని పేదలను ఆదుకునేందుకు రైతుభరోసా తీసుకువచ్చామన్నారు. కూలీ పనిచేసే పేదలకు రైతుభరోసా కింద రూ.12 వేలు ఇస్తున్నామని అన్నారు. గత పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో గ్రామాల్లో ఎవరికైనా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. పేదలు ఇల్లు నిర్మించకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సభల ద్వారా రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. గ్రామ సభల ద్వారా గ్రామాలకు అధికారులను పంపిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా కావాలంటే ఎవరైనా ఫాంహౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలోనే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోందని చెప్పారు.

### నిరంతరం కృషి చేస్తాం..

"ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి. రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఇచ్చిన గ్యారంటీలను అమలుచేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డులు కోసం ఎదురుచూపులు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. రైతు భరోసాతో ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వానిది విడదీయరాని అనుబంధం. రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని మొదలుపెట్టింది కాంగ్రెస్సే. 2024 ఆగస్టు 15న రూ.21వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశాం. 25.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21వేల కోట్లు జమ. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే 55,147 ఉద్యోగాలు ఇచ్చాం" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
సోమవారం - 27 - జనవరి - 2025

# పాల్ రెడ్డి మెమోరియల్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 26: 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాల్ రెడ్డి మెమోరియల్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణమ్మ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ముఖ్య అతిథిలుగా హాజరైన అశ్వర్థ జూవెలర్స్ అధినేత నారాయణ, లక్ష్మి శ్రీనివాస జూవెలర్స్ రామ్ మోహన్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు జాతీయ పతాకం ఆవిష్కరణ చేసి జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అశ్వర్థ జూవెలర్స్ అధినేత నారాయణ అందజేసిన విద్యా సామాగ్రిని అశ్వర్థ జూవెలర్స్ అధినేత నారాయణ, లక్ష్మి శ్రీనివాస జూవెలర్స్ రామ్ మోహన్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# లింగాల జిల్లాపరిషత్ హైస్కూలులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



లింగాల (కదిలించే వార్త) జనవరి 26: లింగాల మండలకేంద్రంలోని ఎగువలింగాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్ జాతీయజెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు రిపబ్లిక్ డే విశిష్టత, రాజ్యాంగ రచన కోసం మన జాతీయనాయకులు చేసిన కృషి, రాజ్యాంగం నిర్దేశించిన ప్రాథమికహక్కులు, విధులు, ఆదేశసూత్రాలు, మన బాధ్యతలు, దేశ సర్వభౌమాధికారాన్ని సమైక్యతను కాపాడడానికి విద్యార్థులు కంకణ బద్ధులై ఉండాలనే అంశాలను వివరించారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈసందర్భంగా చదువులో ప్రతిభ కనపరిచిన, క్రమశిక్షణకలిగిన విద్యార్థులను గుర్తించి, వారికి ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. తరువాత విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.లిఈ కార్యక్రమంలో లింగాల జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, దివ్యాంగుల విద్యా సహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, అటెండర్ షరీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



# ప్రజాసేవకు సరైన వేదిక మానవతా సంస్థ




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 26: దేశ గణతంత్ర దినోత్సవ మరియు మానవత నెలవారి సమావేశ సందర్భంగా 26 1 2025 తేదీన పులివెందుల పెన్షనర్స్ అసోసియేషన్ భవనమునందు సమావేశం ఏర్పాటు చేయడమైనది. సభ అధ్యక్షులుగ మానవత సెక్రటరీ గంగిరెడ్డి ముఖ్య అతిథులుగా, వై రమణారెడ్డి ఫిజియోథెరపిస్ట్ రిటైర్డ్ ఆర్మీ , పులివెందుల పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏవి గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ప్రార్ధన గీతము జేవి రామ రెడ్డి రిటైర్డ్ టి ఓ టెలికంగారు ఆలపించారు.. ముఖ్య అతిథి వై రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవకు సరైన వేదిక మానవతా సంస్థ అంటూ మానవతా సేవలను కొనియాడుతూ సంస్థకు పదివేల రూపాయలు విరాళము ప్రకటించారు. సమావేశంలో మానవతా చైర్మన్ డి వి కొండా రెడ్డి మానవతా కుటుంబ సభ్యులు రాఘవ రెడ్డి కే రామసుబ్బారెడ్డి టి కృష్ణమూర్తి ప్రసంగించారు. సమావేశానికి హాజరైన సభ్యులకు ఏవీ గోపాల్ రెడ్డి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అల్పాహారం ను అందజేయడం జరిగింది. సమావేశంలో వక్తలు గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ గీతాలాపనతో సమావేశం ముగించడం జరిగింది.

# ఆహార విజ్ఞాన శాస్త్ర - సాంకేతిక కళాశాలలో " 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు"




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 26: పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో " 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు" ఆదివారం అనగా జనవరి 26 న ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ కళాశాల ప్రధాన భవనం ఎదురు జాతీయ జెండా ఎగురవేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ గడిచిన 75 ఏళ్ల చరిత్రలో భారత దేశం సాధించిన పురోగతి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులు సాధించి పెట్టిన ఈ స్వాతంత్రం మనమందరం చట్టాలను గౌరవించి, ప్రభుత్వాల మార్గదర్శకాలు పాటించినప్పుడే దేశం మరింత పురోగతి సాధిస్తుంది అని తెలిపారు. కళాశాలలో విద్యార్థులు బాగా చదువుకొని, నైపుణ్యాభివృద్ధి సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని పేర్కొన్నారు. గడిచిన సంవత్సర కాలంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలం పురోగతి మరియు కళాశాల విద్యార్థులు సాధించిన ర్యాంకులు, ఉద్యోగాలు, విజయాలు, కళాశాలకు నూతనంగా సమకూరిన ప్రయోగశాలల యంత్రాలు గురించి తెలియ చేసి, మరికొద్ది రోజుల్లో ప్రతిష్టాత్మక ఆహార ప్రాసెసింగ్ కంపెనీల్లో ట్రైనింగ్ కు వెళ్ళబోతున్న నాల్గోవ సంవత్సర విద్యార్థులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సర విద్యార్ధినిలు పాడిన దేశ భక్తి పాట అందరిని ఆకట్టుకుంది. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి పలువురు విద్యార్థులు కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్. జయమ్మ, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్. జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, లైబ్రరీ సిబ్బంది శ్రీమతి సుధారాణి, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 26: పులివెందుల టిడిపి కార్యాలయంలో ఆదివారం తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా లిమారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ మన రాజ్యాంగం చాలా గొప్పదనిమన దేశం సర్వసత్తాక గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన పర్వదినం జనవరి 26. గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. 75 సంవత్సరాలుగా రాజ్యాంగం మన దేశానికి సమగ్రంగా మార్గ నిర్దేశనం చేస్తోంది. రాజ్యాంగ స్ఫూర్తిని అజరామరంగా వర్ధిల్లేలా చేయడం మనందరి బాధ్యత. మన దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని. రాజ్యాంగ రచన చేసి గణతంత్ర రాజ్యంగా అవతరించడం కోసం జ్ఞాన సంపదను ధారపోసిన మేధావుల ఆదర్శాలను ప్రతి ఒక్కరం అందిపుచ్చుకోవాలి.ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధులకు రక్త గ్రూప్, రక్తహీనత పరీక్షలు



లింగాల (కదిలించే వార్త) జనవరి 26: లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమం లో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి వినాయక క్లినికల్ ల్యాబ్, మథర్ థెరిస్సా క్లినికల్ ల్యాబ్ ల సహకారం తో లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం లోని వృద్దులకు ల్యాబ్ టెక్నీషియన్ లు రాఘవరెడ్డి, మహమ్మద్ రఫీ లు రక్త గ్రూప్ నిర్ధారణ మరియు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు రసూల్, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# 10 సూత్రాలతో రాబోయే ఐదేళ్లలో జిల్లా తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రణాళిక రూపొందించి కృషి చేస్తున్నాం

**జిల్లాను అన్నిరంగాలలో అగ్రస్థానంలో ఉంచుతాం**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో వైభవంగా**

**76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకావిష్కరణ చేసి,**

**జాతీయ గీతాలాపన చేసిన జిల్లా కలెక్టర్**





పుట్టపర్తి, (కదిలించే వార్త) జనవరి 26: శ్రీ సత్య సాయి జిల్లాలోని, పుట్టపర్తి నందు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. తదనంతరం పెరేడ్ వీక్షణ చేసి సాయుధ దళాల నుంచి గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అంతకుముందు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకున్న జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ్ సారధి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ సందేశాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చదివి వినిపించారు. అందరికీ నమస్కారం.. 76వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా ఈ వేడుకలలో పాల్గొనటానికి విచ్చేసిన స్వాతంత్ర్య సమర యోధులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, పాత్రికేయులకు, జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, అపురూప త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని లౌకిక, ప్రజాస్వామ్య, సార్వభౌమ, గణతంత్ర దేశంగా 1950 జనవరి 26వ తేదీన అవతరించిందన్నారు. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా మనం సగర్వంగా జరుపుకుంటున్నామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు ఆంధ్రప్రదేశ్ చిత్రపటంలో ప్రత్యేక స్థానం ఉంది. అమూల్యమైన ఆధ్యాత్మిక, సామాజిక సేవల ద్వారా మొత్తం ప్రపంచాన్నే పుట్టపర్తికి రప్పించిన ఆధ్యాత్మిక గురువు శ్రీ సత్యసాయి నడయాడిన నేల ఇది. పుట్టపర్తి జిల్లా కేంద్రంగా వెలసిన శ్రీ సత్య సాయి జిల్లా ఆదర్శవంతమైన వ్యవసాయ పద్ధతులకు, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చారిత్రక, ఆధ్యాత్మిక, శిల్పకళా వైభవానికి, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రాచీన కళల కాణాచిగా విరాజిల్లుతోంది. మానవాళికి మంచిని బోధించిన అమృత మూర్తులు నడయాడిన పవిత్రమైన నేల ఇది. ఇక్కడ ప్రాచీన కళలు, సాంస్కృతిక వైభవం, పర్యాటక విశేషాలు, పురాతన ఆలయాలు ఎన్నో ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను, లేపాక్షి, పెనుకొండ గగన్ మహల్, బాబయ్య స్వామి దర్గా, పుట్టపర్తి ప్రశాంతి నిలయం, కదిరి ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయం, ప్రజా కవియోగి వేమన సమాధి, తోలుబొమ్మలు, కియా పరిశ్రమ, హిందూపురం హ్యాండ్లూమ్స్, ధర్మవరం పట్టు... ఇలా ఎన్నో విశేషాలు అడుగడుగునా అగుపిస్తాయి. ఐదేళ్లలో పేదరికంలేని సమాజం.. 2047 నాటికి నూరుశాతం అక్షరాస్యత.. తలసరి ఆదాయం 3,200 డాలర్ల నుంచి 42,000 డాలర్లకు పెంచడం.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు వృద్ధి చేయడం.. రాష్ట్ర ప్రజల సగటు ఆయుఃప్రమాణాన్ని 85 ఏళ్లకు పెంచడం.. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్కు ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడము ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్ర సుస్థిరాభివృద్ధివంటి సమున్నత లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర-2047 దార్శనిక పత్రాన్ని13- 12-2024వ తేదీన విజయవాడ నందు గౌరవ ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, పారిశ్రామిక వేత్తలు, రైతులు, ప్రజల సమక్షంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు విడుదల చేయడమైనది. అందులో భాగంగా మన జిల్లాకి సంబంధించి ప్రతి ఆర్థిక సంవత్సరమునకు లో 15% పెరుగుదలను సాధించుటకు అనగా ప్రస్తుతం వున్న ?. 44,059 5 ?? 2028-29 . 97,316 5 డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ 2024-29ను తయారు చేయడమైనది. అనగా జిల్లాలో 2022- 23 సంవత్సరంలో వున్న తలసరి ఆదాయం రూ.1,98,880/ నుండి 2028-29 సంవత్సరం నాటికి తలసరి ఆదాయం రూ. 4,32,189/ - సాదించడానికి ప్రణాళికలు తయారుచేయడమైనది.



వ్యవసాయ శాఖ

**1. విత్తన పంపిణి వివరాలు:**

2024-25 ఖరీఫ్ మరియు రబీ సీజనులలో 104874 క్వింటాళ్ళ వేరుశనగ, కందిపప్పు, శనగ మరియు రాగి విత్తనాలను రూ.39.79 కోట్ల రాయితీతో 128231 మంది రైతులకు సరఫరా చేయడం జరిగినది.

2. పంట ఋణాలు 455761 మంది రైతులకు రూ.6647 కోట్ల పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం జరిగినది.

3. ప్రత్యామ్నాయ పంటలు :

ఖరీఫ్ 2024 నందు పంటలు వేయని మిగులు భూములలో 15009 క్వింటాళ్ళ ప్రత్యామ్నాయ పంట విత్తనాలను 80% రాయితీపై రూ.10.60 కోట్ల సబ్సిడీతో రైతులకు సరఫరా చేయడమైనది.

4. -పంట నమోదు : జిల్లాలో ఖరీఫ్ 2024-25 నందు 207758 హెక్టార్లలలో రబీలో ఇప్పటి వరకు 21685 హెక్టార్లలో -పంట నందు నమోదు చేయడమైనది. దీనివలన రైతులకు వడ్డీలేని ఋణాలు, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన, ఇన్ పుట్ సబ్సిడీ మరియు పంట కొనుగోలు వంటి పథకాలు వర్తిస్తాయి. సామాజిక వన విభాగము:-2024-25 సం. గాను పథకము క్రింద రూ. 916.18 లక్షలతో, 30 లక్షల మొక్కలు నర్సరీలలో పెంచి ప్రజలకు ఉచితంగా పంచడం జరుగుతుంది.



**గిరిజన సంక్షేమ శాఖ**

జిల్లాలోవున్న 11 వసతి గృహములలో 1,950 మంది విద్యను అభ్యసించుచున్నారు. సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలలో పాసైన గిరిజన విద్యార్థికి ప్రోత్సాహక బహుమతిగా రూ.1 లక్ష అందచేయడమైనది. సాంఘిక సంక్షేమ శాఖ జిల్లాలో ఉన్న 26 వసతి గృహముల మౌలిక వసతులు కల్పించటకై రూ.585.91 లక్షలు మంజూరు చేశారు. ఈ సంవత్సరము 10వ తరగతి పబ్లిక్ పరిక్షలలో 90.91 % ఇంటర్మీడియట్లో 76.54 % ఉతీర్ణత సాధించడమైనది. 4,468 డప్పు మరియు 2,340 చర్మ కళాకారులకు నెలకు రూ. 4,000/- చొప్పున పెన్షన్ ఇచ్చుచున్నాము. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమము మరియు సాధికారిత శాఖ జిల్లాలో 44 ప్రీ మెట్రిక్ వసతి గృహములలో 4,147 మంది 13 పోస్ట్ మెట్రిక్ వసతి గృహములలో 1,114 మంది విద్యార్థులు విద్యను అభ్యసించుచున్నారు జిల్లా వెనుకబడిన తరగతులు సేవా సహకార సంఘం : బి.సి. స్వయం ఉపాధి పథకం: ఈ ఆర్థిక సం.లో రూ.28.02 కోట్లతో 1,472 మంది లబ్ధిదారులకు 50% సబ్సిడీతో రూ.14.01 కోట్ల సబ్సిడీ మరియు రూ. 14.01 కోట్ల బ్యాంకు రుణము మంజూరు చేయడమైనది. ఇ-బి.సి స్వయం ఉపాధి పథకం :ఈ ఆర్థిక సంవత్సరంలో 187 మంది బి.సి యువతకు 50% సబ్సిడీతో రూ.1.62 కోట్ల సబ్సిడీ మరియు రూ.1.62 కోట్ల బ్యాంకు రుణాలు మంజూరు చేయడమైనది. చంద్రన్న స్వయం ఉపాధి /కాపు స్వయం ఉపాధి పథకం: 345 మంది లబ్ధిదారులకు 50% సబ్సిడీతో రూ.5.80 కోట్ల సబ్సిడీ మరియు రూ 5.80 కోట్ల బ్యాంక్ రుణము మంజూరు చేయడమైనది జనరిక్ ఫార్మసీ యూనిట్ల పథకము : ఈ పథకం క్రింద బి.సి మరియు కాపు యువతకు మెడికల్ షాప్ లు ఏర్పాటుకై 62 మందికి రూ.2.48 కోట్ల రుణాలు మంజూరు చేయడమైనది. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ పరికరాలు :2024-25 వ ఆర్థిక సం.లో 117 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.2.13 లక్షల విలువ గల ఉపకరణాలు మంజూరు ఆర్థిక పునరావాసం ): 2024-25వ ఆర్థిక సం.లో 22 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.55.43 లక్షలు మంజూరు చేయడమైనది.

**స్త్రీ, శిశు సంక్షేమ శాఖ :**

జిల్లాలో 2,207 మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు, 617 మినీ అంగన్వాడీ కేంద్రముల ద్వారా ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల వయస్సు కలిగిన 1,08,752 పిల్లలకు పౌష్టిక ఆహారము పంపిణీ చేయడమైనది. బాల సంజీవిని సంపూర్ణ పోషణ పథకము : ఈ పథకము కింద 23,441 మంది గర్భవతులకు మరియు బాలింతలకు కిట్స్ ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతున్నది.

**గృహహింస నుండి మహిళలకు రక్షణ చట్టము 2005 :**

ఈ చట్టం క్రింద 28 కేసులు నమోదు కాగా 3 కేసులు రాజీ అయినవి. 22 కోర్టునకు సమర్పించగా, 3 కేసులు విచారణలో ఉన్నవి. సమగ్ర బాలల పరిరక్షణ పథకం క్రింద 73 బాల్య వివాహాలు నిలుపుదల చేయడమైనది.

**సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ, వ్యవసాయేతర, గ్రామకంఠం స్థిరాస్తుల సర్వే కొరకు ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టును ప్రారంభించడం జరిగినది. ప్రయివేట్ డ్రోన్ల సహాయంతో ఇప్పటి వరకు 370 గ్రామాలలో 6,716.96 ద్వారా పూర్తిచేయడమైనది. రీసర్వేలో భాగంగా 4 లలో కలిపి 161 గ్రామాలకు 13 నోటిఫికేషన్ను జారీ చేయడమైనది.జిల్లాయందు ప్రతి మండలం నుంచి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, అందులో గ్రామ సరిహద్దు సర్వే, ప్రభుత్వ భూముల సర్వే పూర్తి చేసి, జనవరి 20వ తేదీ నుండి భూ నిజనిర్ధారణ జరుగుతుంది. రీసర్వేలో ఉత్పన్నమయ్యే అభ్యంతరాలను పరిష్కరించటానికి జిల్లాయందు ప్రతి మండలానికి మొబైల్ మేజిస్ట్రేట్ ఏర్పాటు చేయడం జరిగినది. ప్రతి సర్వే నంబరును ఉచితముగా సర్వేచేసి భూమి సరిహద్దురాళ్ల ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుంది.

**బ్యాంకులు :**

31-12-2024 నాటికి అన్ని బ్యాంకులు కలిపి రూ.7,893 కోట్లు వ్యవసాయ రంగమునకు ఋణాలు పంపిణీ చేయడమైనది మరియు అన్ని ప్రాధాన్యత రంగాలకు మొత్తము రూ. 11,316 కోట్ల ఋణాలు మంజూరు చేయడమైనది.ప్రజా పంపిణీ వ్యవస్థ ఒక్క మనిషికి 5 కిలోల చొప్పున బియ్యము, అర (½) కిలో పంచదార, 1 నుండి 3 కేజీల జొన్నలు లేదా రాగులు మరియు 1 కిలో కందిపప్పు జిల్లాలో వున్న 5,72,609 రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేయుచున్నాము. జిల్లాలో వున్న రేషను కార్డు దారులకు ప్రతి ఏటా 100.49 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు సబ్సిడీ అందచేయుచున్నారు.

**దీపం పథకం -2 :**

ఈ పథకం 29 అక్టోబరు 2024న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అంతటా ప్రారంభము 29-10-2024 2 16-01-2025 3,11,324 గ్యాస్ రీఫిల్స్ బుకింగ్ జరుగగా. 3,06,893 లబ్ధి దారులకు నేటి వరకు 24.58 కోట్ల రూపాయలు సబ్సిడీ జమ చేయడమైనది. మొదలైన సంక్షేమ పథకాలను ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, తదితరులు, అన్ని శాఖల శాఖాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 26: పులివెందుల లోని స్థానిక భాకరాపురం లోని జగన్ సార్ క్యాంపు కార్యాలయం లోఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ గంతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ,ఈ కార్యక్రమంలో ముందుగా మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి జెండా వందనం స్వీకరించారు, కార్యక్రమం లో నాయకులు భారత రాజ్యాంగం మరియు స్వతంత్ర ఉద్యమ నాయకుల గురించి కొనియాడారు, తదనంతరం కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలియచేసి స్వీట్లు పంపిణీ చేసారు, కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సంసిద్ సతీష్ రెడ్డి స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 26: వేంపల్లి పట్టణంలోని సంసిద్ధ సతీష్ రెడ్డి పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి జాతీయ పథకాన్ని ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు గణతంత్ర దినోత్సవం భారతదేశం యొక్క గొప్ప ప్రజాస్వామ్య విలువలకు సంబంధించిన వేడుకని మన రాజ్యాంగాన్ని రూపొందించినప్పటి నుంచి దానిని స్వీకరించే వరకు భారతదేశం ప్రతి పౌరుడి స్వరానికి నిజంగా విలువనిచ్చే గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు శాంతియుతంగా సహజీవనం చేసే అపారమైన వైవిధ్యభరితమైన భూమి. గణతంత్ర దినోత్సవం మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసింది. ఈ రోజు మనం ఈ చారిత్రాత్మక దినాన్ని జరుపుకుంటున్నప్పుడు ఈ వైవిధ్యాన్ని స్వీకరించి ఐక్యమైన, సంపన్నమైన భారతదేశం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తికరంగా చూసి ఆనందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ,వైస్ ప్రిన్సిపాల్ పరిమళ దేవి,లోకేష్,రాయుడు అధ్యాపకులు పాల్గొన్నారు.



# శ్లోక స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు..



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 26: వేంపల్లి శ్లోక స్కూల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి మాట్లాడుతూప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదనీ మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తుచేస్తుందన్నారు. ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజనీ ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందన్నారు ఇది మనమందరం గర్వించాల్సిన, గౌరవించవలసిన రోజని. స్వాతంత్ర్యం కోసం పోరాడి మన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన మన స్వాతంత్ర్య సమరయోధుల కృషిని గుర్తించడం కోసం మనలో ప్రతి ఒక్కరి బాధ్యతను ప్రతిబింబించాలని అన్నారు. దేశం శాంతి, సమానత్వం, న్యాయంతో అభివృద్ధి చెందుతూనే ఉందన్నారు.మనమందరం మన దేశం యొక్క నిరంతర విజయానికి, అభివృద్ధికి తోడ్పడతామని ప్రతిజ్ఞ చేద్దాం అన్నారు ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ రమేష్ తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# వేంపల్లి మేజర్ పంచాయితీ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో ఉత్తమ సేవలు అందించాలి సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు**




వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 26: స్థానిక పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సర్పంచ్ తో పాటు, వార్డుసభ్యులు, పంచాయతీ ఇఓ, సిబ్బంది గౌరవవందనం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ పూర్తి రాజ్యాంగబద్ధంగా పాలన సాగించుకునే రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని, అదే స్ఫూర్తితో మరింత ఉత్తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి, వార్డు సభ్యులు అంజీ, నరసింహ గౌడ్, హరి, సునీల్, బికారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం - 27 - జనవరి - 2025

# గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



(కదిలించే వార్త) జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, భారత స్వతంత్ర పోరాట ఆశయాల నెరవేర్చడానికి దేశ ప్రజలందరూ ప్రజాస్వామ్యనీడలో సుభిక్షంగా సురక్షితంగా జీవించడానికి వీలుగా రూపొందిన రాజ్యంగం అమల్లోకి వచ్చిన శుభదినం, రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారు అని, అలాగే భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా పెద్దది మరియు లిఖిత రాజ్యాంగం, రాజ్యాంగాన్ని రచించడానికి సుమారు రెండు సంవత్సరాల 18 నెలల 11 రోజులకు సమయం పట్టిందని అలాగే రాజ్యాంగం రచించడానికి సుమారుగా 64 లక్ష రూపాయలు ఖర్చు అయిందని రాజ్యాంగం అమలులోనికి వచ్చిన 1950 జనవరి 26తేదీన గుర్తుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని ఈ తేదీన భారతదేశం పూర్తిగా లౌకిక ప్రజాస్వామ్యంగా దేశంగా రూపొందించబడిందని, రాజ్యాంగం ద్వారాఅందరికీ సమన్యాయం విద్య వైద్యం చేకూరుతాయని ఇది ఒక జాతీయ పండుగని ఇది మన అందరి పండుగని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయరాముడు, విఆర్ఓ కుళ్లాయప్ప, మాజీ సర్పంచ్ సుంకన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ నజీరు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం మరియు రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు



గార్లదిన్నె (కదిలించే వార్త) జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ భావి భారత పౌరులకు నాతోటి ఉపాధ్యాయుని , ఉపాద్యాయుల కు మిత్రులకు మరియు శ్రేయోభిలాషుల అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు .ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య సమరయోధుల గురించి వారి జీవితా చరిత్రల గురించి స్మరించుకుంటూ వున్నాం కానీ వారిని ఆదర్శంగా తీసుకొని మనలో ఎంతమంది దేశసేవ కోసం పాటు పడుతున్నాం ఒకసారి ఆలోచించండి, కావున ఇప్పటినుండి అయినా మనలో మార్పు తెచ్చుకొని దేశ సేవ కోసం మనవంతు కృషిచేద్దాం అని దేశసర్వతోముఖాభివృధికి పాటుపడదాం అని తెలియజేశారు. జై హింద్.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





(కదిలించే వార్త) జనవరి 26: చిలమత్తూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగం విశిష్టతను, గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించడం వల్ల సామాన్యుల అభ్యున్నతికి ఏ విధంగా తోడ్పడుతుందో స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జిల్లా కార్యదర్శి రమణ, మండల కన్వీనర్ చిన్నా ప్రవీణ్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబెర్ అగ్గి శ్రీనివాసులు, బీజేపీ మండల కన్వినర్ హరి జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ మూర్తి, శివ, మండల నాయకులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు మనోహర్, కిరణ్, వేంకటాద్రి, మండల సంయుక్త కార్యదర్శులు సోము, ధర్మేంద్ర, రంగనాథ్, కళ్యాణ్, జగదీశ్, శశి, మరియు నాయకులు జనసైనికులు రమేష్ రెడ్డి, చరణ్, మహేష్ , మారుతీ, శంకర, నరసింహమూర్తి, ప్రసాద్, ఆనంద్, వెంకటేష్, పాల్గొన్నారు.

# రణస్థలంలో ఘనంగా 76 వ ఘణతంత్ర దినోత్సవం వేడుకలు





రణస్థలం (కదిలించే వార్త) జనవరి 26: మండలంలో ప్రభుత్వ కార్యాలలలో, ప్రభుత్వ పాఠశాలలలో 76 వ ఘణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోగల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు బి. రమణయ్య పథాకావిస్కరణచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎందరో మహానుభావుల శ్రమ ఫలితమే నేడు ఎన్నో ఫలాలు అందుకుం టున్నామన్నారు. మండల పరిషత్ ఆవరణలో ఎం పి డి ఒ ఈశ్వరావు పథాకావిస్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్ పి టి సి సీతారాం, ఎఒ ధనుంజయరావు, ఈఓఆర్ డిఒ ప్రకాశ్ రావు, ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదానోపాధ్యాయులు బి. రమణయ్య ఆద్వర్యంలో బారీ ర్యాలీ నిర్వహించారు.

# శ్రీ వివేకానంద హై స్కూల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



సింహాద్రిపురం (కదిలించే వార్త) జనవరి 26: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శ్రీ వివేకానంద హై స్కూల్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సింహాద్రిపురం, కొండాపురం మండల ఎం.ఈ.ఓ.ఎం-1.శ్రీ ఎం.ఓబులేసు హాజరై, పతాక ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు మరియు పాఠశాలలో నిర్వహించిన క్రీడాపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కె. ఖాదరవలి, డైరెక్టర్ కె.ఎం .జాఫర్ సాహెబ్ మరియు హెడ్ మిస్టర్ ఎస్. షేహనాజ్ బేగం మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తనకల్లు గవర్నమెంట్ హాస్పిటల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 26: తనకల్లు గవర్నమెంట్ 30 పడకల ఆసుపత్రిలో నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన డాక్టర్ విజయ్ కుమార్, హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం రిపబ్లిక్ డే దినోత్సవాన్నిఘనంగా జరుపుకున్న హాస్పిటల్స్ సిబ్బంది ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమేష్ బాబు, భాస్కర్ నాయక్, సులోచన,డైరెక్టర్లు శ్రీనివాసులు, సురేష్ గోపి హాస్పిటల్స్ సిబ్బంది, నర్సులు శానిటైజర్ సిబ్బంది,టీడీపీ నాయకులు, క్లస్టర్లు చెరిపిటి రవి, పీజీ మల్లికార్జున, బాలిలేని రవి, ముస్తఫా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




తొండూరు (కదిలించే వార్త) జనవరి 26: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు డాక్టర్ ఆరిపుల్లా ఆధ్వర్యం లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. డాక్టరు సిబ్బంది తో కలిసి జండా వందన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగము వలన మనం సాధించుకున్న స్వాత్యంత్రం ,స్వేచ్ఛ దేశ పురోగతికి,అభివృద్ధికి దోహద పడా లి అన్నారు. మన ప్రధాన మంత్రి,మన ముఖ్యమంత్రి స్వప్నం 2047 వ సంవత్సరం నాటికి ప్రపంచము లో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని అలాగే ఆరోగ్య రంగం లో అందరికీ ఆరోగ్యం అందించి మాతా, శిశు మరణాలను తగ్గించాలని , సంక్రమణ , సంక్రమణ. వ్యాధుల లను తగ్గించి తద్వారా వచ్చే మరణాలను తగ్గించాలని,జీవన శైలి మార్పు, ఆహారంలో మార్పు లను అవలంబించాలని సమాజ ఆరోగ్యమే మన లక్ష్యంగా అందరం కలిసి ఐక్యంగా పనిచేద్దామని తెలిపారు. ఈ పర్వదిన సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీల యందు రంగోలి ద్వారా సేవ్ గర్ల్ చైల్డ్,, క్షయ ముక్తిభారత్,అవయవదానం ప్రాధాన్యత,తల్లిపాల ప్రాధాన్యత పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసారు,ఈ కార్యక్రమం లో డాక్టర్ రేష్మా,కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, హెల్త్ ఎద్యుకేటర్ మలయ్య,హెల్త్ సూపర్వైజర్ శశికళ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్ర చెరువుపల్లి ఎంపీపీ స్కూల్ నందు జాతీయ జెండా ఆవిష్కరించిన

## స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు.





తనకల్లు (కదిలించే వార్త) జనవరి 26: తనకల్లు మండలం పరిధిలోని ఎర్ర చెరువుపల్లి. ఎంపీపీ స్కూల్ నందు గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగింది. స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలకు దేశ నాయకులు గురించి ఈ విధంగా తెలిపారు బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరినీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఆనాటి నుంచి గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చింది.

### నేటి తరానికి తెలుసా

గణతంత్ర దినోత్సవ ప్రత్యేకత ఏంటని ఈ తరం వారిని అడిగితే వారికి ఈ రోజు ఒక పబ్లిక్ హాలిడే. కుటుంబంతో, స్నేహితులతో సరదాగా గడిపే ఒక సెలవు రోజు. అంతకు మించి వారికేమి తెలియదు. ఈ జాతీయ సెలవు రోజున ఎంత మంది స్వాతంత్ర సమర యోధులను స్మరించుకుంటారంటే సమాధానం ఉండదు. దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. జలియన్ వాలాబాగ్ ఉదంతం తరువాత ఒక్కసారిగా కళ్లు తెరచిన భారత నేతలు లాహెూర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి కల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా, మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారు.



### ఇది మనమందరం గుర్తుంచుకోవాలి

ఏడాదికోసారి వేడుకలు జరుపుకొని మర్చిపోవడం కాదు గణతంత్ర దినోత్సవం అంటే ఏమిటి? ఎందుకు జరుపుకుంటున్నాం? రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు ఏంటి? బాధ్యతలు ఏంటి? అనే విషయాలు కూడా అందరూ తెలుసుకోవాలి. హక్కులు కోసం పోరాడడం మాత్రమే కాదు బాధ్యతలు కూడా విస్మరించకూడదు. ఈ దేశం నాకు ఏమీ ఇవ్వలేదని పరాయి దేశాలకు పారిపోవడం కాదు. ఈ దేశం కోసం మనమేం చేయగలమో చేసి చూపించాలి. అప్పుడే భారత దేశం అభివృద్ధి చెందుతున్న దేశం కాకుండా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుతుంది. అని అన్నారు .

### స్కూల్ టీచర్ మహేష్ మాట్లాడుతూ

ముఖ్యంగా యువత ఈ బృహత్తరమైన బాధ్యత స్వీకరించాలి. ఈ దేశమేగినా ఎందు కాలిడినా భరతమాత ముద్దు బిడ్డలమని మరువకూడదు. మన దేశం కోసం ఎలాంటి త్యాగమైన చేయడానికి సిద్ధంగా ఉండాలి జననీ జన్మ భూమిశ్చస్వర్గాదపి గరీయసి!అన్నట్లు కన్నతల్లిని జన్మభూమిని ఎన్నటికీ మరువకూడదు అని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పిల్లలకు కబ్బడి పోటీలు కోకో, జనరల్ నాలెడ్జ్ కోషన్స్ ,(క్విజ్ )రూపంలో నిర్వహించారు పిల్లలకు మొదటి బహుమతి తృతీయ బహుమతి, తృతీయ బహుమతిఅందజేశారు . ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, టీచర్ మహేష్, అంగన్వాడి టీచర్ కమలమ్మ, వర్కర్ అంగన్వాడి ఆయా అక్కయమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





పరకాల (కదిలించే వార్త) జనవరి 26: హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య తో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 1950 జనవరి 26న దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది భారత రాజ్యాంగమని అన్నారు. ఈ రోజు ఏ దేశం వెళ్లిన భారతీయుల మని గర్వంగా చెప్పుకుంటున్నాం అంటే దానికి కారణం భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం అని అన్నారు. గాంధీ మహాత్ముడు గ్రామ స్వరాజ్యం, ప్రజాపాలన రెండు కోరుకున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రజాపాలన చూస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలకులు కుటుంబ పాలన చేశారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాలకు కూడా బాధ్యత ఉంటుందని, ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావలని, కానీ ఈ రోజుల్లో ప్రతిపక్ష పార్టీలు కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని అన్నారు. అదేవిధంగా పరకాల నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా దామెర మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులకు సంక్షేమ పథకాల పత్రాలను అందజేశారు. అంతకుముందు ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రి నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నూతన పథకాలలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ఈరోజు దామెర గ్రామ ప్రజల మధ్య పండుగ వాతావరణం లో ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు ఏర్పాటు చేసుకుని లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గ్రామ సభలో చర్చించుకోవడం జరిగిందన్నారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి సైతం లబ్ధిని చేకూర్చడానికి పై నాలుగు పథకాల ద్వారా లబ్ధి అందేలా నిరంతర మహా ప్రక్రియ అని అన్నారు. ప్రతి మండలంలోని ఒక గ్రామ పంచాయతీలో నేడు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా వ్యవసాయం చేసే రైతుకు వ్యవసాయ యోగ్యమైన భూమికి పెట్టుబడి సాయంగా 762 మంది రైతులకు రైతు భరోసా అందజేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమిలేని వ్యవసాయ కూలీలకు 6వేల చొప్పున రెండు విడుదల సంవత్సరానికి 12 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు: వివిధ మార్గాల ద్వారా సేకరించిన రేషన్ కార్డు లేని లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయి పరిశీలన చేసి రేషన్ కార్డులు అందజేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ద్వారా దారిద్ర రేఖకు దిగువ ఉండి ఇంట్లో లేని పేద కుటుంబాలకు, ఇంటి నిర్మాణం స్థలం కలిగి ఉన్న కుటుంబాలకు మొదటి విడతలో అందజేస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. రైతు బంధు పేరుతో గత ప్రభుత్వ పాలకులు ఖజానాను ఖాళీ చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకొని రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్న నిధులను కాజేసీ ప్రజలకు అప్పు చూపడం జరిగిందని మండిపడ్డారు. ప్రజా పాలనలో, కులగన సర్వేలో వచ్చిన దరఖాస్తులను, అర్హులైన వారి వివరాలు గ్రామ సభలలో చదివి వినిపిస్తూ ప్రజల మధ్యలో ఎంపికకు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.

# శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 26: శిల్పారామం, పులివెందులలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కోలా ప్రసాద్ వారి సహకారంతో డ్యాన్స్ మాస్టర్ రాజా, శ్రీ రాజా కళా నిలయం ఆద్వర్యంలో వారి చిన్నారులు దేశభక్తి గీతాలు నృత్యాలతో ప్రేక్షకులను ఎంతగానో అక్కట్టుకున్నారు. ముఖ్యంగా చిన్నారులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ,మేమే ఇండియన్స్ మేమే ఇండియన్స్, దేశం మనదే తేజం మనదే.. ఎగురుతున్న జెండా మనదే దేశభక్తి గీతాలుకు వేసిన నృత్యం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, పరిపాలన అధికారి సుధాకర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ.



పరకాల (కదిలించే వార్త) జనవరి 26: 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల సి.ఎస్.ఐ కాలనీలో మడికొండ బ్రదర్స్ ఏర్పాటు భారత రత్న డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన అనంతరం పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి, హాజరై జాతీయజెండా ఆవిష్కరణ చేశారు అనంతరం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం రాయడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనేక ఇబ్బందులు ఎదుర్కొని దేశం కోసం అహర్నిశలు కష్టపడి రాజ్యాంగాన్ని రాయడం జరిగింది. అంబేద్కర్ అందరివాడు 1950 జనవరి 26 నాడు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థను అమల్లోకి తీసుకొని రాజకీయ సమానత్వం సామాజిక ఆర్థిక జీవన దేశం సార్వభౌమ ప్రజాస్వామిక దేశంగా మరియు గణతంత్ర రాజ్యాంగ ప్రకటించుకుంది అంబేద్కర్ వ్యక్తిగతం అంటరానితనం నిర్మూలన పేదరిక నిర్మూలన ఓటు హక్కును కల్పించడం మన దేశానికి ఒక గొప్ప గణతంత్ర రాజ్యాంగాన్ని అందించిన మహా గొప్ప నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కూడా చైర్మన్ ఇనగాల. వెంకట్రాంరెడ్డి, ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, బూర దేవేందర్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్, ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, నాయకుడు డాక్టర్. మడికొండ శ్రీను, బొల్లె బిక్షపతి, పాడి ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ పోరండ్ల సంతోష్ బండి సదానందం గౌడ్, ఒంటేరు సారయ్య అబ్బ శ్రీనివాస్ ఒంటేరు శ్రావణ్ మంద నాగరాజు బుర్ర రాజమౌళి పసుల విజయ రుద్రమదేవి భోగం కమల చంద్రమౌళి చందుపట్ల రాఘవరెడ్డి వసంత దాట్ల కోమల పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసి డైరెక్టర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు అనుబంధ సంఘాలు నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముంటి మడుగుకేశవరెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం



గార్లదిన్నె (కదిలించే వార్త) జనవరి 26: మరణించిన కుటుంబ సభ్యులకు 10000/- రూపాయలు ఆర్థికసాయం చేసిన సింగనమల నియోజకవర్గం ద్విసభ కమిటీ సభ్యుడు ముంటిమడుగుకేశవరెడ్డి అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం పెనకచర్ల గ్రామంలో నివాసముంటున్న ఎరుకల సుబ్బయ్య మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి వారి కుమారుడు కి?10000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలిచిన సింగనమల ద్వి సభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలి



చిలమత్తురు (కదిలించే వార్త) జనవరి 26: మండల ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలని తహసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పుష్కరించుకొని మండల కార్యాలయతో పాటు అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు.రాజ్యాంగ సృష్టి కర్త డా: అబెద్కకర్ సూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతి ఒక్కరూ గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని చూచించారు.అన్ని గ్రామ పాఠశాల,సచివాలయం కార్యాలయాలలో తివర్ణ పథకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేసి స్వీట్ ను పంచారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వెంకటేశ్ లు, డిప్యూటీ తహసీల్దార్,వీఆర్వో లు,గ్రామ కార్యదర్శి లు ,గ్రామికులు పాల్గొని వందేమాతరం వందేమాతరం అంటూ జండాను ఎగురవేశారు...

## కోడూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్య కరువైన మౌలిక వసతులు



చిలమత్తూర్ (కదిలించే వార్త) జనవరి 26: చిలమత్తూర్ మండలం కోడూరులోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో మౌలిక వసతులు కరువయ్యాయి..అక్కడికి వచ్చే రోగులకు మంచాలపై బెడ్లు లేని అవస్థలు పడుతున్నారు.అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు వైద్యశాలకు పక్కనున్న శెట్టిపల్లి చుట్టపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఐరెన్,సుక్రోజ్, గ్లూకోజ్, సెలైన్ బాటిల్స్ ఎక్కించడానికి తప్పని సరిగా మంచాలపై బెడ్లు ఉంటే సౌకర్యవంతంగా ఉంటాయని రోగులు మనవి చేసుకొంటున్నారు..వైద్య అధికారులు వెంటనే స్పందించే అవసరం ఉంది.

# బాలయ్యకు అభినందనలు తెలిపిన జనసెన మండల కన్వీనర్: చిన్న ప్రవీణ్



(చిలమత్తూర్) (కదిలించే వార్త) జనవరి 26: హిందుపురం శాసనసభ్యులు నటసింహం నందమూరి బాలకృష్ణకు కళారంగంలో పద్మభూషణ్ వరించడాన్ని హర్షిస్తూ చిలమత్తూరు జనసేన పార్టీ మండల కన్వినర్ చిన్నా ప్రవీణ్ , జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా సినీ రంగంలో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ, అలాగే రాజకీయాల్లోనూ అనేక సేవకార్యక్రమాలు చేస్తూ, హిందూపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న "నందమూరి బాలకృష్ణకు"మండల జనసేన పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

# అన్ని రంగాల్లో తండ్రికి తగ్గ తనయుడు :- పద్మభూషణ్ ముద్దుల బాలయ్య

### కూటమి నాయకులు పద్మభూషణ్ ముద్దుల మామయ్యకు కేక్ కట్టింగ్

### నటసింహం నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు అందుకున్న సందర్భంగా మండల ప్రజలకు విజ్ఞప్తి




చిలమత్తూర్ (కదిలించే వార్త) జనవరి 26: చిలమత్తురు మండల కూటమి కుటుంబ సభ్యులకు విన్నపం గౌరవనీయులు స్వర్గీయశ్రీ.నందమూరి తారరామారావు ముద్దుల తనయుడు, సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు ,అన్న సాక్షాత్తు తెలుగు రాష్ట్రాల దేవుడులిహిందూపురం శాసనసభ్యులు శ్రీ.నందమూరి బాలకృష్ణకు కళల విభాగంలో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత,ప్రతిష్ఠాత్మకమైన "పద్మభూషణ్"అవార్డును అందజేసిన సందర్భంగా రేపు అనగా సోమవారం ఉదయం 10.30 గంటలకు చిలమత్తూరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్టింగ్,పూలమాలలు వేసి అభినందనలు తెలియ జేయడానికి ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.కావున చిలమత్తూరు కింద బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఏత్తున ర్యాలీగా వెళ్లి అక్కడ పూలమాల వేసి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేయాలి. కావున మండలంలోని కూటమి కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు,డీలర్లు,అభిమానులు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..మండల కన్వీనర్ రంగారెడ్డి

## అత్యంత ఘనంగా నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమాలు.



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 26: పులివెందుల స్థానిక సరస్వతి విద్యా మందిర్ నందు 76వ గణతంత్ర దినోత్సవం నిర్వహణలో భాగంగా భారత జాతీయ జెండా ను ఆవిష్కరించి అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గణతంత్ర దినోత్సవం గురించి మనకు ఉన్నటువంటి రాజ్యాంగం గురించి స్ఫూర్తిదాయకం ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఆవోపా సంఘం అధ్యక్షుడు మేడం దినేష్ కుమార్ , వాసవి క్లబ్ అధ్యక్షుడు రొట్టెల వినోద్ కుమార్ , మరియు వనిత క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి మేడ రత్నాలు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు మరియు బిస్కెట్ ప్యాకెట్స్ అందజేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేసు శ్రీనివాసులు గారు, ఆవోపా సంఘం స్టేట్ కార్యదర్శి మేడ సాయిబాబా , వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ దిండుకుర్తి నాగభూషణం , క్లబ్ జోనల్ చైర్ పర్సన్ సగళా మహేంద్ర బాబు , వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు మాలేపాటి విజయకుమార్ , పద్మనాభయ్య , మరియు అన్ని క్లబ్బుల సంఘాల కార్యదర్శు మిట్ట మహేశ్వర్ గుప్తా ,కోశాధికారులు మెంటా హరికిషన్, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## నల్లబెల్లి ప్రెస్ క్లబ్ లో గణతంత్ర వేడుకలు

### జాతీయ జెండాను ఎగురవేసిన ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్



వరంగల్( (కదిలించే వార్త) జనవరి 26: నల్లబెల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పాత్రికేయులు జరుపుకున్నారు. నల్లబెల్లి ప్రెస్ క్లబ్ ఆవరణం లో తహసిల్దార్ ముప్పు కృష్ణ,సబ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ , మహిళ సంఘాలు,ప్రజా సంఘాలు,దళిత సంఘాల ఆధ్వర్యం లో ఆదివారం జాతీయ జెండా ఎగురవేశారు. భవిష్యత్ లో ఫెడరేషన్ కార్యక్రమాలను విస్తరించి జర్నలిస్టుల సమస్యల కోసం శాంతియుత పోరాటాలు చేస్తామని నల్లబెల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ము రాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్,రాము,సహాయ కార్యదర్శి అడ్డ సతీష్,కోశాధికారి విజయ్ చారి ,క్లబ్ సభ్యులు చెట్టుపెల్లి విజేందర్,సురేష్,రామకృష్ణ,రవి పాల్గొన్నారు.ం

## తానే అనుకుంటే తన వెనుక సారంట....

### ఫేక్ రిజిస్ట్రేషన్ లతో దళితుల భూములు స్వాహా....



గార్లదిన్నె మండలం, (కదిలించే వార్త) జనవరి 26: గత కొన్ని రోజులుగా గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో కొనసాగుతున్న దళిత రైతుల భూవివాదంలో రోజులు గడిచే కొద్దీ కొత్త కోణాలు వెలుగుచూస్తున్నాయి. స్థానికంగా ఉన్న ఒక ఫ్యాక్టరీలో మేనేజర్ గా పని చేస్తున్న వ్యక్తి ఈ తతంగమంతా ముందుండి నడిపాడని గతంలో బాధిత రైతులు భావిస్తున్నారు. కానీ అతను ముందుండి నడిపించాడని తన వెనుకున్నది హైదరాబాదుకు చెందిన ఒక ప్రముఖ వ్యాపార వేత్త అనే సరికొత్తకోనం వెలుగు చూసింది. సంబంధిత ధ్రువపత్రాలు లేకున్నా ఎలాంటి భూమినైనా అధికారులను కాసుల మాయాజాలంతో లోబరచుకొని కాజేయడం తనకు వెన్నతో పెట్టిన విద్యల తెలుస్తోందని, అందుచేతనే తన సారును అడ్డుపెట్టుకొని దొరికిన భూములను భూ బకాసురుడిలా మింగేస్తున్నాడని ఆ వ్యక్తిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. తన వ్యవహారం బయటపడి అధికారుల దృష్టికి వెళ్లినా కూడా తన సారు జోక్యంతో నయానో భయానో అధికారులను లొంగదీసుకుని మభ్యపెడుతున్నారని సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా దళితుల భూముల విషయంలో ఇంతటి వివాదం జరుగుతున్నప్పటికీ విషయం వెలుగులోకి రాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై స్థానికులు సంబంధిత రెవెన్యూ అధికారిని వివరణ కోరగా ఎటువంటి ఆధారాలు లేకుండా ఫేక్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, దీనిపై తక్షణమే తగిన చర్యలు తీసుకొని, ఈ విషయాన్ని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సంబంధిత భూములను వివాదాస్పద జాబితాలో చేర్చడం జరుగుతుందని బాధిత రైతులకు రెవెన్యూ అధికారి హామీ ఇవ్వడం జరిగింధి.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్ వాహనాల తనిఖీ






అనంతపురం (కదిలించే వార్త) జనవరి 26:జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రజల భద్రత మరియు రక్షణలో భాగంగా అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు రహదారులపై సంచరిస్తూ వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన మరియు రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు చేపట్టారు.

## మహనీయుల స్ఫూర్తితో,ప్రజలకు సేవలందిస్తున్నాం.

-76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి.

-నగరంలో పలు చోట్ల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి.

-గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిచేస్తూ పాలన సాగుతోంది.

=అసలైన రాజ్యాంగం ఇప్పుడే అమవుతోందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి.




అనంతపురం (కదిలించే వార్త) జనవరి 26: స్వాతంత్రం కోసం ఎంతో మంది నాయకులు ఎన్నో త్యాగాలు చేశారని... అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ పాలన సాగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో పలు చోట్ల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ముఖ్యనాయకులంతా పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అసిస్టెంట్ కలెక్టర్, కమిషనర్ వినూత్న, మేయర్ వసీంతో, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ సిబ్బంది, కలసి పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ తర్వాత పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా 1950 జనవరి 26 నుండి మనం జరుపుకుంటున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన మహనీయులందరినీ స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. గతంలో ఏపీలో అదే భారత రాజ్యాంగం పరిహాసానికి, ధిక్కారానికి గురయ్యాయని.. కానీ ఇప్పుడు ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నిజమైన రాజ్యాంగం అమలవుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

## తోపుదుర్తి మహేష్ రెడ్డి మరణం వెనుక చాలా అనుమానాలు ఉన్నాయి.

-గత కొన్ని రోజులుగా ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజారెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నాడు.

-ఈ క్రమంలో మహేష్ రెడ్డి రైలు పట్టాలపై శవమై కనిపించడం అనుమానాలకు తావిస్తోంది.

దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలి.. పరిటాల శ్రీరామ్.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 26: ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన తోపుదుర్తి మహేష్ రెడ్డి మరణం వెనుక చాలా అనుమానాలు ఉన్నాయని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమలదొడ్డి-నాగిరెడ్డిపల్లి మార్గంలో ఉన్న రైల్వే పట్టాలపై తోపుదుర్తి మహేష్ రెడ్డి శవమై కనిపించడం తీవ్ర సంచలనం రేపింది. విషయం తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ అనంతపురం ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ వద్దకు చేరుకొని. మహేష్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మహేష్ రెడ్డి తల్లిదండ్రులను ఓదార్చారు. యువకుడు, ధైర్యవంతుడైన మహేష్ రెడ్డి మరణం చాలా బాధాకరమని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. 2019 తర్వాత తోపుదుర్తి మహేష్ రెడ్డి తనను కలిశాడని.. అప్పటినుంచి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఆయన సోదరులు అతన్ని టార్గెట్ చేశారన్నారు. వారి భూముల విషయంలో లేని సమస్యలు సృష్టించి ఇబ్బందులు పెట్టారన్నారు. అక్రమంగా కేసులు పెట్టి చాలాసార్లు కొట్టారన్నారు. ఆ క్రమంలో తన పేరు చెప్పాలని ఎన్ని సార్లు ఒత్తిడి తెచ్చినా మహేష్ రెడ్డి ధైర్యంగా నిలబడ్డారన్నారు. గత కొన్ని రోజులుగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజారెడ్డి మహేష్ రెడ్డితో అతని తండ్రికి ఫోన్ చేసి బెదిరింపులకు దిగాడన్నారు. ఇందుకు ఫేస్ బుక్ లో ఉన్న కొన్ని పోస్టులే సాక్ష్యం అన్నారు. ఈ క్రమంలోనే అతను రైలు పట్టాలపై శవమై కనిపించడం చాలా అనుమానాలకు తావిస్తోందన్నారు. అయితే దీనిని ఆత్మహత్యగా చిత్రీకరించి పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మహేష్ రెడ్డి మరణానికి వేరే కారణాలు ఉన్నాయని చెప్పే ప్రయత్నం కూడా చేస్తున్నారన్నారు. కానీ పోలీసులు దీనిపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మహేష్ రెడ్డి మరణంతో తోపుదుర్తి గ్రామం తో పాటు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరినీ కలచివేసిందన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులు తమ సొంత గ్రామానికి చెందిన యువకునిపై ఇలా కక్ష గట్టడం దుర్మార్గమన్నారు. మహేష్ రెడ్డికి కూడా వారి పిల్లలకు ఉన్న వయసు ఉంటుందని.. వారి కళ్ల ముందే పుట్టి పెరిగాడని.. అలాంటి వ్యక్తి విషయంలో కక్ష కట్టి వేధించడం సరైనది కాదన్నారు. ఈ విషయంలో ఎస్పీని కలుస్తామని అవసరమైతే.. ఉన్నత స్థాయిలో ఫిర్యాదు కూడా చేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తి అలవర్చుకోవాలి..

### జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

,పుట్టపర్తి (కదిలించే వార్త) జనవరి 26: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్, జిల్లా ఎస్పీ వి. రత్న , జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తదితరులు పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో వేడుకలలో పాల్గొని ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిగా అనుగుణంగా ఉంటూ ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నడుచుకుంటూ దేశాన్ని దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా







కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, ప్రజలు విద్యార్థిని విద్యార్థుల ను ప్రత్యేకంగా కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం స్వాతంత్ర సమరయోధులైన కీర్తిశేషులు గాజుల నరసయ్య కుటుంబ సభ్యులు అయినా శివరాం ప్రతాప్ కు జిల్లా కలెక్టర్ ఆత్మీయ సత్కారం చేశారు.

#### ఆకట్టుకున్న గణతంత్ర దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు

76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పుట్టపర్తి పోలీస్ పెరియడ్ గ్రౌండ్లో ఆదివారం ఉదయం జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరింప చేశాయి. ధర్మవరం జీవనజ్యోతి పాఠశాల, జగరాజుపల్లి కేజీబీవీ విద్యార్థులు, గిరిజన సంక్షేమ పాఠశాల కదిరి మరియు గోరంట్ల విద్యార్థినిలు, బుక్కపట్నం డైట్ కాలేజీ విద్యార్థిని విద్యార్థుల బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో దేశభక్తి ఉట్టిపడే విధంగా మరియు మతసామరస్యం జాతీయ సమైక్యత పెంపొందించుకునే విధంగా సందేశాత్మకంగా విద్యార్థుల కళా నృత్య ప్రదర్శనలు జరిగాయి.

#### ఉత్తమ శకటాల వివరాలు ఇలా ఉన్నాయి.

హిందూపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ శకటం ఎంతగానో ఆకర్షణీయంగా నిలిచి ప్రథమ స్థానం తో మొదటి బహుమతిని పొందింది. రెండవ స్థానం బహుమతిని జిల్లా పరిషత్ సీఈవో పంచాయతీ అధికారి మూడవ స్థానం బహుమతి ఉపాధి హామీ పథకం డ్వామా, నాలుగవ స్థానం బహుమతిని జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటం బహుమతి పొందడం జరిగింది.

#### స్టాల్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర

గణతంత్ర వేడుకలలో భాగంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మరియు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, పట్టు పరిశ్రమ, ఉద్యాన శాఖ మరియు ఏపీఎంఐపి, డి ఆర్ డి ఏ, వెలుగు, మెప్మా ,ఐసిడిఎస్,. చేనేత జౌళి శాఖ, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖలు, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 102, 104, 108 వాహనాల ను ప్రజాక్షేత్రంలో ఏర్పాటు చేశారు.

#### ఉత్తమ స్టాల్స్ వివరాలు ఇలా ఉన్నాయి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మొదటి బహుమతి పొందింది.**

రెండవ స్థానం బహుమతి అటవీశాఖ కాగా మూడవ స్థానం బహుమతిని పశుసంవర్ధక శాఖ పొందింది.

ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రజలు పెద్ద



ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి ఆర్ల శ్రీనివాసులు, డిఆర్ఓ విజయ సారథి, డీఎస్పి విజయ్ కుమార్, ఆర్డిఓ అరుణ , సిపిఓ విజయ్ కుమార్ , డిఆర్డిఏ పిడి నర్సయ్య , డ్వామా పిడి విజయానంద్, డీఎస్ఓ వంశీకృష్ణ, డి ఈ ఓ కృష్ణప్ప, ఎస్. సి.ఏపీఎస్పీడీసీఎల్ సురేంద్ర, పలువురు పోలీసు శాఖకు చెందిన అధికారులు, జిల్లా ప్రభుత్వ అధికారులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత

### విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు







విజయవాడ (కదిలించే వార్త) జనవరి 26: రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పాల్గొన్న సీఎం చంద్రబాబునాయుడు దంపతులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సవితతో పాటు పలువురు మంత్రులు, అధికారులు. రిపబ్లిక్ సందర్భంగా ఏర్పాటు చేసిన శకటాలు ఆహూతులను అలరించాయి విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన అధికారులకు మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేసిన గవర్నర్ అబ్దుల నజీర్.

## ఉత్తమ ఎస్సైగా లక్ష్మీనారాయణ



ఆత్మకూరు (కదిలించే వార్త) జనవరి 26: ఆత్మకూరు ఎస్సై లక్ష్మీనారాయణ ఉత్తమ ఎస్ఐగా అవార్డు పొందడం పట్ల పలువురు ఆనంద వ్యక్తం చేశారు. ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ఆదివారం అనంతపురంలో ఉత్తమ ఎస్సైగా అవార్డు తీసుకున్నందుకు పలువురు అభినందనలు తెలిపారు.

## అవార్డు గ్రహీత సత్య సాయి జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు కి శుభాకాంక్షలు





## రాజ్ భవన్‌లో ఎట్‌హోంలో ఆర్ డీ టీ మాంచో ఫెర్రర్, విశాలతో మంత్రి నారా లోకేష్ కార్యక్రమంలో.

## ఆహ్లాదంగా ఎట్ హోమ్

: తొలిసారిగా ఎట్ హోమ్ లో సామాన్య , విశిష్ట వ్యక్తులు

: మొట్ట మొదటిసారిగా అమర వీరుల సైనిక కుటుంబాలను "ఎట్ హోమ్ "కు ఆహ్వానించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

: జిల్లా అధికారులతో ఆహ్లాదంగా గడిపిన కలెక్టర్ దంపతులు



అనంతపురము, (కదిలించే వార్త) జనవరి 26: సంప్రదాయానికి భిన్నంగా మొట్ట మొదటిసారిగా జిల్లాకు చెందిన అమర వీరుల/సైనిక కుటుంబాలను 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన "ఎట్ హోమ్ " కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆహ్వానించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు దేశ రక్షణలో ఉంటూ సరిహద్దుల్లో వీర మరణం పొందిన సైనికుల వీర మాతలు వృద్ధులైన లక్ష్మీదేవి, వీరమ్మ లతో కలెక్టర్ డా. వినోద్ కుమార్, వి. తన బంగళాలో ఎట్ హోమ్ సందర్భంగా వారిని ఓదారుస్తూ..దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన తమ కొడుకుల స్థానంలో తనను కొడుకుగా భావించి ఏ సమస్య వచ్చినా తన వద్దకు రావాలని కలెక్టర్ డా. వినోద్ కుమార్ వీర మాతలకు భరోసా ఇచ్చారు. ఉరవకొండకు చెందిన వీర సైనికుడు గిన్నె గిరిప్రసాద్ 2008 లో ఆపరేషన్ ఫాల్కన్ లో దేశ సరిహద్దు ప్రాంతంలో ప్రాణాలు అర్పించడం జరిగింది. వీర సైనికుడి తల్లి వీర మాత వీరమ్మ, వీర సైనికుడి తమ్ముడు గిన్నె సురేంద్ర ల తో కలెక్టర్ డా. వినోద్ కుమార్ ఎట్ హోమ్ లో మాట్లాడి..వారి వివరాలను , యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పమిడి వంకరాజు కాలవ గ్రామానికి చెందిన మరో వీర సైనికుడు బి. అమరనాథ్ దేశ సరిహద్దుల్లో విధుల్లో ఉంటూ 2018 లో ఆపరేషన్ రైనో లో దేశం కోసం ప్రాణాలు అర్పించారు. వారి తల్లి తలారి లక్ష్మి దేవి, కుటుంబ సభ్యులు నరసింహులు తో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా ఎప్పుడైనా తనను కొడుకుగా భావించి తన వద్దకు రావచ్చని కలెక్టర్ భరోసా ఇచ్చారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప వీర సైనికుల కుటుంబాలకు వివరాలను కలెక్టర్ కు వివరించారు. అలాగే, విభిన్న ప్రతిభావంతులు, సామాన్యుల్లో అసామాన్య సేవ చేస్తూ గుర్తింపు పొందని విశిష్ట వ్యక్తులను జిల్లా కలెక్టర్ ఎట్ హోమ్ కు ఆహ్వానించి వారితో కలెక్టర్ డా. వినోద్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా, వీర మాతలను, విశిష్ట వ్యక్తులు ముష్టూరు సర్పంచ్ నెట్టెం సరస్వతి, అంధులు వెంకట నారాయణ తదితరులను కలెక్టర్ డా. వినోద్ కుమార్ సన్మానించారు..మెమెంటోలను బహూకరించారు. ఎట్ హోమ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల పిల్లలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఏక పాత్రాభినయం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. జిల్లా అధికారులు కొందరు దేశభక్తి పాటలు పాడగా, కూచిపూడి నాట్యం, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వారికి మెమెంటోలను కలెక్టర్ అందించారు. ఎట్ హోమ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ దంపతులు, వారి కుటుంబ సభ్యులతో పాటు జడ్జ్ శివశంకర్, ఎస్ పీ జగదీష్ కుమార్ , జేసీ శివ నారాయణ్ శర్మ, ట్రైనీ కలెక్టర్ బి. వినూత్న, డిఎఫ్ఓ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఎడి రామకృష్ణ, డిటిసిపిఓ సువర్ణ, తాడిపత్రి ఏఎస్పీ, అన్ని శాఖల జిల్లా అధికారులు, డిఆర్ఓ, ఆర్డీఓలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710